# దేవీశరన్నవరాత్రోత్సవాలు షురూ..

## మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు, భక్తుల ప్రత్యేక పూజలు

కీసరగుట్ట ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతిపూజ

**కీసర, అక్టోబర్ 15:** కీసరగుట్టలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ చైర్మన్ రమేశ్‌శర్మ తెలిపారు. కీసరగుట్ట ఆలయంలో ఆదివారం దసరా శరన్నవరాత్రి సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య గణపతిపూజను చైర్మన్ దంపతులు ప్రారంభించారు.

కీసరగుట్టలో అమ్మవారు శ్రీ స్వర్ణకవచ శివ దుర్గాదేవిగా భక్తులకు దర్శనం

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తూంకుంట మున్సిపాలిటీలోని గాయత్రి మహాక్షేత్రంలో బాల త్రిపుర సుందరిగా అమ్మవారు దర్శనం

మేడ్చల్ పట్టణంలోని రాఘవేందర్‌నగర్ కాలనీలో భక్తులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి చండీయాగం, లలితాసహస్రనామ అర్చన నిర్వహించారు

మేడ్చల్‌లోని గడిమైసమ్మ తల్లి బాల త్రిపుర సుందరిదేవీగా భక్తులకు దర్శనం

# సబ్బండ వర్గాల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్

బట్రాజుల ఆత్మీయ సమ్మేళనంలో వారితో కలిసి అభివాదం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ దయాకర్‌రెడ్డి,మేయర్లు బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి,పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి

## బట్రాజుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డి

**బోడుప్పల్, అక్టోబర్ 15:** సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అనేక బృహత్తర పథకాలను తీసుకువచ్చి, పారదర్శకంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని కార్మిక, ఉపాధికల్పనశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం బోడుప్పల్ పరిధి ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ బట్రాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.సమాజానికి విద్యనందించి యువతను సన్మార్గంవైపు తీసుకురావడానికి కృషిచేసిన బట్రాజులకు రాజకీయ ప్రాధాన్యత దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల అనంతరం వారి ఆత్మగౌరవాన్ని పెంచేలా భవననిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి అన్నారు. బట్రాజు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3లక్షల 80వేల జనాభా ఉన్న బట్రాజులను బీసీడీ గ్రూపు నుంచి బీసీ-ఏ గ్రూపుకు మార్చాలని, బట్రాజుల కార్పొరేషన్‌గా మార్చి రూ.2కోట్ల నిధులు ఇవ్వాలని, అదే విధంగా బట్రాజులకు చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.అనంతరం బోడుప్పల్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మేడ్చల్ గ్రంథాలయ శాఖ చైర్మన్ దయాకర్‌రెడ్డి, మేయర్లు బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు వెంకటేశ్, రాజు, విజయ్, బట్రాజు నాయకులు విష్ణువర్ధన్ రాజు,పూర్ణ చందర్‌రాజు, కరుణాకర్‌రాజు, శేఖర్‌రాజు, కృష్ణంరాజు, బాలరాజు,హేమలత, శ్రీనివాస్‌రాజు, నర్సింగరాజు, వెంకట్‌రాజు, పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

బోడుప్పల్ 15వ డివిజన్ ఇన్‌చార్జి సిగురు రేణుకర వికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరగా కండుడా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గౌరవం, ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు,పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, స్థానిక నాయకులు జంగారెడ్డి, వెంకటేశ్, రవికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నాయకులను, కార్యకర్తలను కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## నేడు విద్యుత్ ఫీడర్ల మరమ్మతు

**మేడ్చల్, అక్టోబర్ 15:** నూతన్‌కల్ గ్రామ పరిధిలోని 11కేవీ భారతి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించనున్నందున సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు ఏఈ పవన్ చందుతెలిపారు. నూతన్‌కల్ పరిధిలోని పరిశ్రమలు, గృహ కనెక్షన్లకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అలాగే గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాలో కోత విధిస్తున్నామని ఏఈ వెంకటేశ్ గౌడ్ తెలిపారు.

### కొల్తూర్ సబ్ స్టేషన్ పరిధిలో..

**శామీర్‌పేట:** 33-11కేవీ కొల్తూర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ విశ్వ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు కొల్తూర్, రైస్‌మిల్, స్నేహా ఫ్లాట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

**సిద్దిపేట మెయిన్ బ్రాంచ్**
మెదక్ రోడ్డు, సిద్దిపేట,
సిద్దిపేట జిల్లా-502103, తెలంగాణ

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**{రూల్ 8(1)}**

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, **సిద్దిపేట-2 శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 64.68 లక్షలు (అరవై నాలుగు - అరవై ఎనిమిది లక్షలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: **శ్రీ గడ్డమీది స్టీవెన్, శ్రీమతి గడ్డమీది జ్యోతి & శ్రీ గడ్డమీది నాగగౌడ్** లను కోరుతూ 28-02-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **15 జూన్,2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 64.68 లక్షలు** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

శ్రీ గడ్డమీది స్టీవెన్‌కు చెందిన 120 చ.గజాల విస్తీర్ణపు భూమి మరియు గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులో 403.55 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో తెలంగాణ, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్ గ్రామం & మండలం వద్దగల సర్వే నం. 24, 25 & 34, ప్లాట్ నం. 16 పార్ట్ (దక్షిణం వైపు), H.No. 5-431/13 కలిగిన నివాస ఇల్లు కలిగిన ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.16 పార్ట్ (ఉత్తరం వైపు), దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 30 అడుగుల రోడ్, పడమర: పొరుగువారి భూమి.

**తేది: 11-10-2023**
**ప్రదేశం : సిద్దిపేట**
**చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**